చెన్నై, బెంగుళూరును తలదన్నేలా... 7

## గన్నవరం విమానాశ్రయ బ్యూటిఫికేషన్





18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 19 డిసెంబర్ 2024 పేజీలు 8


# అంతా మాయే...




- గాంధీనగర్ సబ్ రిజిష్ట్రార్ కార్యాలయంలో డబ్బులతోనే రిజిస్ట్రేషన్
- సామాన్యులకు తప్పని తిప్పలు
- 2 శాతం కమిషన్ లేకుంటే ఫైళ్ల పై కొరివి
- బ్రోకర్లకు మాత్రమే రాజమార్గాలా?

" దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సామెత గుర్తుందా.... అయితే గాంధీనగర్ సబ్ రిజిష్ట్రార్ ఆఫీసుకు రండి. ఒక్క అర్ధగంట మాత్రమే వేచి చూడండి.. ఏ ప్రభుత్వ కార్యాలయాల్లో చేయని విధంగా ఇక్కడ పనిచేస్తుంటారు. బ్రోకర్ల మాట వింటూ కమిషన్ ఇవ్వని వారికి చుక్కలు చూపిస్తూ వారెవ్వా ఏం సంపాదన రా బాబూ " అని అనక మానరు.

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్

వివరాలు 2లో

భవాని దీక్షల విరమణ సందర్భంగా

## ఏర్పాట్లు పరిశీలన సీపీ



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం 25న జరుగు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో మిగతా 2లో

## ఆ పోలీస్ బాస్ స్టైలే వేరు..




7లో



భూ సమస్యల పరిష్కారం కోసమే

## రెవెన్యూ సదస్సులు

రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర 2

# 'పినాకిల్'ను ఆవిష్కరించిన లీడ్ గ్రూప్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్ మార్గదర్శకులైన లీడ్ గ్రూప్, ఈ రోజు పినాకిల్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది - ఇది పూర్తిస్థాయిలో పరిశోధించ బడిన పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రం, కంటెంట్‌ను మిళితం చేసే మొట్ట మొదటి, ఆధునిక పాఠ్య ప్రణాళిక పరిష్కారం. భారతదేశం అంతటా 60,000 కంటే ఎక్కువ, అధిక రుసుము గల పాఠశాలల అవసరాలను ఇది తీర్చనుంది. భారతదేశంలోని అధిక-రుసుము గల పాఠశాలలు సాధారణ పాఠ్యప్రణాళికలకు మించి కోరుకునే అవసరమైన ఆవిష్కరణ, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పినాకిల్ తెస్తుంది. లోతుగా పరిశోధించ బడిన, ఎన్ సి ఎఫ్ -సమలేఖనం చేయబడిన పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రం, కంటెంట్‌ను పినాకిల్ మిళితం చేయడమే కాకుండా, విద్యార్థులకు నిజమైన మల్టీ -మోడల్, వ్యక్తిగతీకరించిన, అనుకూలమైన అభ్యాస అనుభవాన్ని అం దించడానికి ఏఐ, ఇతర అధునాతన విద్యా సాంకేతికతలను మిళితం చేస్తుంది. రాబోయే 3 సంవత్సరాలలో, పినాకిల్ లీడ్ గ్రూప్ యొక్క మొత్తం రాబడిలో 40% దోహదపడుతుందని అంచనా వేయబడింది, ఇది కంపెనీ వృద్ధి వ్యూ హంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. అధిక ఫీజు ఉన్న పాఠశాల విభాగంలో తల్లిదండ్రులు చేసే ఖర్చు 2030 నాటికి రూ. 4,300 బిలియన్లు కు చేరుకుంటుందని అంచనా, నాణ్యమైన విద్య కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ఇది ప్రతిబింబిస్తుంది. పినాకిల్ యొక్క లోతుగా పరిశోధిం చిన పరిష్కారాలు ముందుకు తీసుకువెళ్లే (ప్రోపల్సివ్) విద్య కోసం ఈ పెరుగుతున్న తల్లిదండ్రుల డిమాండ్‌ను తీరుస్తాయి. లీడ్ గ్రూప్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా మాట్లాడుతూ, "పినాకిల్ రెండు సంవత్సరాల కంటే ఎక్కువ పరిశోధన, దేశవ్యాప్తంగా పాఠశాలల సహకారం నుండి వచ్చిన పరిజ్ఞానంతో నిర్మించబడింది. ఇది ప్రగతిశీల భారతీయ పాఠశాలల యొక్క దీర్ఘకాల నెరవేరని అవసరాలను ఆధునిక పాఠ్య ప్రణాళిక పరిష్కారాన్ని అందించడం ద్వారా పరిష్కరిస్తుంది. పాఠ్యాంశాలు, బోధనాశాస్త్రం సాంకేతికతలో అత్యుత్తమమైన, ఎన్ సి ఎఫ్ 2023 తో పూర్తిగా సమలేఖనం చేయబడింది. ఇది భారతదేశంలోని పాఠశాల విద్యలో మొదటిది, ప్రాథమికంగా పుస్తకాలు లేదా స్వతంత్ర సాఫ్ట్‌వేర్ లేదా స్మార్ట్ క్లాస్‌రూమ్ కంటెంట్‌పై దృష్టి సారించిన సాంప్రదాయ విధానాల నుండి గణనీయమైన మార్పును సూచిస్తోంది. మేము భారతదేశంలో తయారు చేయబడిన, ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా బ్రాండ్‌ను నిర్మిస్తున్నాము! " అని అన్నారు.

## కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మన్నె కళావతి



**నందిగామ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ శృతి వనంపై కోమటిరెడ్డి రాజగో పాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ మన్నే కళావతి ఖండించారు. బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నందమూరి తారక రా మారావు స్మృతి చిహ్నం దగ్గర అసెంబ్లీ నిర్మిస్తాం అనడం సమాజం కాదు అన్నా రు. రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచవ్యా ప్తంగా ఎన్టీఆర్ అభిమానులు ఉన్నారు. నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బా గుంటుంది లేకపోతే అభిమానులు బుద్ధి చెబుతారు. తెలుగుజాతి బతికి ఉన్నం తకాలం ఎన్టీఆర్ స్మృతి వనాన్ని కదిలించడం ఎవరివల్ల కాదు అని అన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే





**పామర్రు డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రులో జరిగిన వేరువేరు సెమీ క్రిస్మస్ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేకులు కట్ చేసి ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఆయన స్థానిక ఆర్ సిఎం చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన అసెంబ్లీ స్కూల్ యాజమాన్యంతో కలిసి పాఠశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి




**పామర్రు డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ కె.నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం పమిడిముక్కల మండల పరిధిలోని ఫత్తేలంక గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాలలో సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. ఆ గ్రామాల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు తమ సిబ్బంది విచారణ జరుపుతున్నారని పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో గ్రామ సర్పంచ్ సయ్యద్ హిదయతుల్లా, మండల సర్వేయర్, విఆర్ఓ, గ్రామ సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో వివిధ సమస్యలకు సంబంధించి నాలుగు అర్జీలు అందాయి.

## రాధా మృతి తమ పార్టీకి తీరనిలోటు : ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 18 మేజర్ న్యూస్:** పెదపారు పూడి మండలం వానపా ముల గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వీరపనేని రామకృష్ణ (రాధా) బుధవారం మృతి చెందగా స్థానిక శాసనస భ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివ దేహం పై పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పిం చారు. రామకృష్ణ మృతితో పార్టీకి ఎంతో తీరని నష్టం జరిగిందని ఈ సంద ర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ బాలకృష్ణ



**నందిగామ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** పట్టణం లోని, జిల్లా పరిషత్ స్కూల్ లో నిర్వహించిన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందిగామ రెవిన్యూ డివిజనల్ ఆదికారి కే బాలకృష్ణ పాల్గొన్నారు. నందిగామ రెవిన్యూ గ్రామంలో గల రైతులు వారి సమస్యలను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి అర్జీల ద్వారా అందించారు. సదస్సు గురిం చి ఆర్డిఓ మాట్లాడుతూ సదస్సులో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కారం చేసి సదరు పరిష్కారాన్ని ఎండోర్స్మెంట్ ద్వారా ప్రజలకు తెలియజేయవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ తహసీల్దార్ యన్ సురేష్ బాబు, ఆర్ఐ వేణి కుమారి, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు రాతలు మానుకోవాలి



**ఏ.కొండూరు మేజర్ న్యూస్ :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస రావుపై రాస్తున్న తప్పుడు కథనాలను మానుకోవాలని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల బీసీ సెల్ నాయకులు బెజవాడ శంకర్ అన్నారు. చీమలపాడు లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ తిరువూరులో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని మన ఊరు తిరువూరు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు ప్రజలనుఅడిగి తెలుసుకుంటున్న సమయంలో మహిళలు బెల్ట్ షాపులు జన ఆవాసాలకు, విద్యాలయాలకు దగ్గరలో ఉండటంతో మందుబాబులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ గొడవలు సృష్టిస్తున్నారని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సమీపంలో ఉన్న బెల్టు షాపులను మూయించారన్నారు. తిరువూరులో విచ్చలవిడిగా ఉన్న మద్యం బెల్ట్ షాపులు దేవాలయాలు, విద్యాలయాలు సమీపంలో మద్యం పెట్టి మద్యం విక్రయిస్తుంటే దాన్ని వ్యతిరేకించిన ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావును విమర్శిస్తూ ఆయన పై ఒక దినపత్రికలో వచ్చిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నిజాయితీ నిబద్ధతతో ప్రజల శ్రేయస్సే తన లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళుతూ ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఇలాంటి రాతలు మానుకోవాలని తీవ్రంగా ఖండించారు.



## స్టార్ ఆరోగ్య డిజి సేవను ఆవిష్కరించిన స్టార్ హెల్త్

**విజయవాడ మేజర్ న్యూస్ :** దిగ్గజ భారతీయ రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ అండ్ కంట్రోల్ (సీసీడీసీ) భాగస్వామ్యంతో తమ వినూత్నమైన సీఎస్ఆర్ కార్యక్రమం స్టార్ ఆరోగ్య డిజి సేవను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఆరోగ్య సేవలు, అంతగా లేదా అస్సలు అందని మారుమూల ప్రాంతాల్లోనూ కీలకమైన వైద్య సర్వీసులను అందుబాటులోకి తెచ్చే దిశగా టెలిమెడిసిన్, మొబైల్ హెల్త్ యూనిట్ల సామర్థ్యాలను మేళవించడం ద్వారా గ్రామీణ కమ్యూనిటీల్లో ఆరో గ్య సంరక్షణకు సంబంధించిన అంతరాలను భర్తీ చేయాలనేది ఈ కార్యక్ర మం లక్ష్యం. ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు యాస్పిరేషనల్ జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళంలోని 44 గ్రామాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుంది. మధుమేహం, హైపర్‌టెన్షన్ వంటి వ్యాప్తి చెందని వ్యాధులకు సంబంధించి ప్రివెంటివ్ హెల్త్‌కేర్, నిర్వహణపై ప్రధానంగా దృష్టి పెడుతుంది.

## కాలిఫోర్నియా బాదంపప్పులతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులు మాంసకృత్తులు, ఆరో గ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీ షియం, జింక్, ఫాస్పరస్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో కూడిన పోష కాహార పవర్‌హౌస్‌గా నిలుస్తాయి. బాదం రుచిని పెంచడమే కాకుండా పండుగ స్ఫూర్తికి కొంత పోషక విలువల ను అందిస్తాయి. ప్రముఖ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురించబడిన 200 కంటే ఎక్కువ అధ్యయనాల్లో, ప్రతిరో జూ కొన్ని కాలిఫోర్నియా బాదంపప్పులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెరను నిర్వహించడంలో సహాయపడుతుందని చూపబడింది. అవి పండు గ సీజన్‌లో బరువు నిర్వహణకు తోడ్పడతాయి. భారతీయుల కోసం ఇటీవల ప్రచురించబడిన ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ఆహార మార్గదర్శకాలు మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినగలిగే పోషకమైన గింజలలో బాదంను ఒకటిగా గుర్తించాయి. కాలిఫోర్నియా బాదంపప్పులను పండుగ వంటకాల్లో చేర్చడం ద్వారా వేడుకలను మరింత ఉల్లాసంగా, ఆరోగ్యవంతంగా చేసుకోండని బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ పిలుపునిచ్చారు.

## రాణా ప్రతాప్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మండలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** సబ్ ట్రెజరీ ఆఫీస్ ఉద్యోగి సైకం రాణా ప్రతాప్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం పరామ ర్శించారు. స్థానిక సబ్ ట్రెజరీ ఆఫీసులో ఉద్యోగం చేస్తూ ఇటీవల గుండెపో టుతో మృతి చెందిన సైకం రాణా ప్రతాప్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, రాణాప్రతాప్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు బండే రాఘవ ఉన్నారు.

## రాణా ప్రతాప్‌కు నివాళులర్పిస్తున్న చిలకలపూడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రెండవ వార్డుకు చెందిన సైకం రాణా ప్రతాప్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందారు. బుధవారం పెద్దకర్మ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు పాల్గొని రాణా ప్రతాప్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిలకలపూడి వెంట పలువురు ప్రజాప్రతినిధులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






**కంచికచర్ల డిసెంబర్ 18 మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల డిజిటల్ అరెస్టు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఏసిపి తిలక్ సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం కంచికచర్ల పోలీస్ స్టేషన్‌ను చేశారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా ఈజీ మనీ పేరుతో కనిపించే యాప్ లు,లోన్ యాప్ లు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు యాప్ల ద్వారా సంప్రదించి వారి వారి అకౌంట్లో నుండి నగదు తస్కరించే అవకాశం ఉందని అటువంటి సమయంలో 1930 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన పి జి ఆర్ సి యాప్ ద్వారా పిటిషన్లను నిర్ణీత సమయంలో పరిష్కరించే అవకాశం ఉందని యాప్ లో అప్లోడ్ చేసిన తరువాత తగిన సమయంలో పరిష్కారం కానట్లైతే లీగల్ మార్గాలను అన్వేషించి పిటిషనర్లకు న్యాయం చేసేలా మార్గ నిర్దేశకాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి మాదకద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన పిల్లలను రీహబిటేషన్ సెంటర్లలో ఉంచడం ద్వారా వారిలో మార్పు తీసుకురావచ్చని తమను సంప్రదిస్తే తగు సహాయం చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటామని ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జరుగుతున్న ప్రమాదాలకు అతివేగం ప్రధాన కారణంగా గుర్తించామని వాహనాన్ని నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. డిజిటల్ అరెస్టుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఏదో నేరంలో మీరు ఇరుక్కున్నారంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఆడియో లేదా వీడియో కాల్ ద్వారా మిమ్ములను సంప్రదించి పలానా నేరం మీపై మోపబడిందని బెదిరింపులకు పాల్పడి తద్వారా మానసిక ఒత్తిడికి గురిచేసి నేరం నుంచి తప్పించే రూపంలో నగదు డిమాండ్ చేస్తారని అటువంటి మోసపూరిత చర్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కంచికచర్ల సిబ్బంది పనితీరు బాగుందని ఏసీపి పేర్కొన్నారు. గంజాయి నియంత్రణ కోసం 19 72 టోల్ ఫ్రీ నెంబర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.గంజాయి కి సంబంధించిన సమాచారం ఈ నెంబర్కు పంపవచ్చు అన్నారు.అలా ఫిర్యాదు చేసిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం రంగంలోకి దిగుతుందని, గంజాయి నియంత్రణపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుందని ఏసీపీ తిలక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ చవాన్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు సరికాదు


**మోక్షం కావాలంటే అమిత్ షా హిమాలయాలకు వెళ్ళి తపస్సు చేసుకోవాలి**

**మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారత పార్లమెంట్‌లో రాజ్యాంగ వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సదస్సులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు ప్రస్తావించిన ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంటూ రాజ్యాంగ నిర్మాత పేరును ఎంపీలు ఎక్కువ సార్లు స్మరించడాన్ని ఆయన వ్యతిరేకించడం, అందుకు బదులుగా రామ నామ జపం చేస్తే మోక్షం లభిస్తుందని అనడం ఆయన కొనసాగుతున్న పదవికి అప్రతిష్ట అని మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అన్నారు. అమిత్ షా అవి రాజ్యాంగ పదవిలో ఉండి అనవలసిన మాటలు కాదని మోక్షాన్ని సిద్ధించుకునే ఉద్దేశం ఆయనకు ఉంటే హిమాలయాలకు వెళ్లి తపస్సు చేసుకోవాలని సూచన చేశారు. రాజ్యాంగ వజ్రోత్సవ సమావేశాల్లో భారత రాజ్యాంగం గురించి ప్రస్తావించే ప్రతిసారి వాటి రూపకల్పన చేసిన మహనీయుడు పేరు తలవడం మామూలేనని అవి జీర్ణించుకోలేని అమిత్ షా రాజ్యాంగ నిర్మాత పై ద్వేషంతో ఇలా మాట్లాడారని అన్నారు. మొదటి నుంచి బిజెపి భారత రాజ్యాంగానికి వ్యతిరేకమనే మేధావుల అభిప్రాయం నేడు పార్లమెంట్లో నిరూపణ అయిందని అన్నారు. ఆయన దైవభక్తిని ప్రదర్శించే ప్రదేశంలో దైవభక్తినే చూపించుకోవచ్చునని కానీ రాజ్యాంగమే ప్రామాణికంగా నడిచే పార్లమెంట్లో అందులోని వ్యవస్థల పట్ల మాట్లాడే సందర్భంలో ఆ చట్టాల ఆవశ్యకతను అవి ఏర్పాటు చేసిన వారి గురించి ప్రస్తావించడం తప్పు ఎలా అవుతుందని మండిపడ్డారు. తమ దైవ భక్తిని బలవంతంగా ఇలా దేశ ప్రజలు వ్యవస్థలపై రుద్దటం రాజ్యాంగానికి వ్యతిరేకమని భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం ఏ మతానికి, కులానికి, వర్గానికి, సంబంధించినది కాదని ముందు ఇది గ్రహించాలని సూచించారు. బిజెపి మత రాజకీయల పార్టీ అని ఉన్న పేరుని మరోసారి పార్లమెంట్ సాక్షిగా రుజువు చేసిన అమిత్ షా ఆ పదవుల్లో కొనసాగడానికి అనర్హులనన్నారు, అందుకు షా బేషరతుగా క్షమాపణ చెప్పి తన వ్యాఖ్యలు వెనక తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### మచిలీపట్నం నుండి విజయవాడకు
## పల్లె వెలుగు పాసింజర్ సర్వీస్ ఏర్పాటు చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నుండి విజయవాడకు రాత్రి 9:30 తర్వాత పల్లె వెలుగు పాసింజర్ బస్ సర్వీస్ లేని కారణంగా మచిలీపట్నం నుండి విజయవాడ మధ్యలో పలు గ్రామాలకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు రైతులు గ్రామీణులు మహిళలు విద్యార్థులు చిన్న చిన్న షాపుల్లో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్న, దృష్ట్యా మచిలీపట్నం డిపో మేనేజర్ కు,వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ, రాత్రి 10:30 గంటలకు పల్లె వెలుగు పాసింజర్ సర్వీస్ మచిలీపట్నం నుండి విజయవాడకు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరడం జరిగింది ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రాత్రిపూట ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారని పేదవారు ప్రయాణ ఖర్చులను భరాయించలేకపోతున్నారని కనుక త్వరితగతిన రాత్రి 10:30 బస్సును పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కోకా ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు అభినందనలు





**కృత్తివెన్ను డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలో మంగళవారం జరిగిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా నెక్కంటి విజయభాస్కరరావు, వైస్ చైర్మన్ గా బొర్రా ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య పత్రికాముఖంగా వారికి అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక స్థానం కల్పిస్తారని ఆయన కొనియాడారు. డిసి వైస్ డిసి లతో పాటు ఆయా గ్రామాల నీటి సంఘ అధ్యక్షులకు ఏకగ్రీవంగా ఎన్నికల నిర్వహించడమే కాకుండా సముచిత స్థానాలు కల్పించినందుకు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామాల వారీగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కమిటీల సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## జాతీయస్థాయి కర్రసాము పోటీ విజేతలకు అభినందనలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నెల్లూరులో జరిగిన జాతీయస్థాయి కర్రసాము పోటీల్లో ఆరు బంగారు పతకాలు సాధించిన శ్రీ విజ్ఞాన విహార్ స్కూల్ విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ పోటీల్లో మూడు బంగారు, ఒక వెండి పతకం సాధించిన మూడవ తరగతి విద్యార్థి కె రిషాంక్, ఒక బంగారు, ఒక వెండి పతకం పొందిన ఒకటో తరగతి విద్యార్థి కె ప్రతీక్, రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించిన ఒకటో తరగతి విద్యార్థి టి అభిషిక్తిని ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎమ్మెల్యేకు కలసిన డీసీ చైర్మన్ కోటేశ్వరరావు



**ఏ.కొండూరు మేజర్ న్యూస్ :** నూత నంగా ఎంపికైన కూనపు రాజు పర్వ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కటారి కోటేశ్వరరావు బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావును ఎమ్మెల్యే శాలువతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు సహకారంతో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి కృషితో గెలిపించారని అభినందించారు.

## దేవినేని ఉమాను కలిసిన డీసీ చైర్మన్ చంద్రశేఖర్



**నందిగామ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్:** దేవినేని వెంకట రమణ బ్రాంచి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు రాటకొండ చంద్రశేఖర్ (చంద్రం) పార్టీ నేతలు పార్టీ నేతలు చిరుమామిళ్ళ సుబ్బారావు, ఇంటూరి శీతయ్య, రాటకొండ శ్రీనివాసరావు, గర్మిడి ప్రభాకర రావు గొల్లపూడి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ క్రమంలో దేవినేని ఉమా ఏకగ్రీవంగా ఎన్నికైన డీసీ చైర్మన్ చంద్రశేఖర్‌ను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెనమకూరు హైస్కూల్లో స్టడీ మెటీరియల్ పంపిణి



**పామర్రు డిసెంబర్ 18 మేజర్ న్యూస్:** ఏసి కార్బయిడ్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) మేనేజింగ్ డైరెక్టర్, పెనమకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో తోట్లవల్లూరు మండలంలోని పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుండాల సంతోషరాణి, పంచాయతీ వార్డు సభ్యుడు మరీదు మధుసూధన రావు, స్కూల్ పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యుడు మరీదు పరశురామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు బాలు తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్‌కి మాకు ఎటువంటి సంబంధాలు లేవు



## పేర్ని నానిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది

### ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత ఆదివారం సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన సర్దార్ గౌతు లచ్చన విగ్రహావిష్కరణ పార్టీలకు అతీతం గా నూజివీడు నియోజకవర్గం లో జరిగింది. ఆ కార్యక్రమం లో నాతో పాటుగా మంత్రి పార్థసారథి, గౌతు శిరీష ఇంకా కొంత మంది గౌడ సంఘ నాయకులు వున్నారు. ఆ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు జోగి రమేష్ కూడా వచ్చారు. ఇది అనుకోకుండా జరిగిన కార్యక్రమం. అయిష్టంగా తప్పని పరిస్థితుల్లోన్నే లచ్చన్న విగ్రహా ఆవిష్కరణకు అంతరాయం కలిగించకూడదనే భావనతో ఆ కార్యక్రమం లో చివరివరకు ఉన్నాము.జోగి రమేష్ వస్తున్నారన్న విషయం మాకు తెలియదు తెలిస్తే ప్రత్యామ్నాయ పరిస్థితులు చేసుకునే వాళ్లం... ఇది ఉద్దేశపూర్వకముగా జరిగినది కాదు.మాకు జోగి రమేష్‌కి ఎటువంటి సంబంధాలు లేవు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారాలోకేష్ నన్ను అక్కున చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాకు సముచిత స్థానం కల్పించింది. తెలుగుదేశం పార్టీకీ, జీవితాంతం ఋణపడి ఉంటాను.తెలుగుదేశం పార్టీకి, సమాజం కోసం ఎంత సేవ చేసానో బాబుకి ప్రజలకు తెలుసు. ఎన్నిటికీ పార్టీ కి నష్టం చేకూర్చే పనులు చేయను.అవగాహన లోపం వల్లన సోషల్ మీడియాలో కొన్ని కథనాలు వచ్చాయి.వాటికీ ఈ ప్రెస్ మీట్ ద్వారా వివరణ ఇవ్వడం జరిగింది.ఇది ఉద్దేశపూర్వకముగా జరిగినది కాదు. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకూండా చూసుకుంటాను. తెలుగుదేశం పార్టీ శ్రేణులు అర్థం చేసుకోగలరు. బందరులో పేర్ని నాని 182 టన్నుల పిడిస్ బియ్యం అక్రమంగా తన గోడౌన్ నుండి తరలించారు.అతనిపై ప్రభుత్వం విచారణ చేపట్టింది.సుమారు కోటి 70 లక్షల విలువ కలిగిన రేషన్ బియ్యం దొంగతనం చేసాడు.దొంగతనం చేసి డబ్బు కట్టినంత మాత్రాన తప్పు ఒప్పు అవ్వదు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.పేర్ని నానిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది.జగన్ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన ఎ ఒక్క ఎమ్మెల్యే ని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు.వారిని చట్ట ప్రకారం శిక్ష పడుతుంది. ఏపీఎస్ఆర్టీసీలో సుమారు 11 వేలు బస్సులు ఉన్నాయి .వాటిల్లో 10 వేలు సంస్థ బస్సులు, మిగిలినవి హైర్ చేసుకున్న బస్సులు. రానున్న రోజుల్లో ప్రయాణికులకు సుఖవంతంగా,సౌకర్యవంతంగా ఉండేందుకు వీటి స్థానాల్లో ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురావాల్సన్నదే చంద్రబాబు నాయుడు కోరిక.దీనికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంది ఎలక్ట్రికల్ బస్సుల వల్లన ప్రయాణికులకు సౌకర్యవంతంతో పాట, సంస్థకు మైలేజ్, మైంటెనెన్స్ భారం తగ్గుతుంది, పర్యావరణ కాలుష్య నివారణ జరుగుతుంది. సంస్థ లాభాల్లోకి రావడానికి ఆస్కారం ఉంది.చంద్రబాబు నాయుడు ఆర్టీసీ ఉద్యోగులకు నైట్ హల్ట్ చేసే వారికీ అలవెన్స్ ఇస్తూ జీవో కూడా ఇవ్వడం జరిగింది ఇంతవరకు ఆర్టీసీలో చార్జీలు పెంచలేదు, ప్రయాణికులపై భారం పడకుండా బస్సు లు మైంటెనెన్స్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు( బుల్లయ్య), జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మాదివాడ నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం

### న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి మార్గదర్శకులని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. స్థానిక ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో మంగళవారం పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య వివిధ చట్టాలను గురించి వివరించారు పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా ఖజానా కార్యాలయ అధికారి ఎస్ రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ ఆశీర్వాదం, జోగి శివ శంకర్ ప్రసాద్, సిహెచ్ ప్రమీల, కే భారతీదేవి, డి విజయలక్ష్మిలను అతిథులు ఘనంగా సన్మానించారు. తొలుత ప్రదర్శించిన కూచిపూడి నృత్యం కోలాట ప్రదర్శన అలరించాయి. రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టిఓలు ఎండి ఇషాక్, శ్రీనివాసరావు, సంస్థ ట్రెజరర్ ఏ శంకర్రావు, బికే దుర్గారావు, యం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ సౌమ్యను కలిసిన నీటి సంఘాల అధ్యక్షులు

**నందిగామ, డిసెంబర్ 18, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ కార్యాలయంలో వీరులపాడు మండల డిసి ప్రెసిడెంట్ కాపా రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ కోట రామారావు వీరులపాడు మండల,నందిగామ మునేరు నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లకు తంగిరాల సౌమ్య అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ఉత్సవాలు తెలుగు సంస్కృతికి ప్రతీక




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి ఉత్సవాలు తెలుగు సంస్కృతికి ప్రతీక అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వీర్నాల ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్రాంతి సంబరాలు, 3కే రన్ కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ చేతులమీదుగా ఫౌండేషన్ ప్రతినిధులు ఆవిష్కరింప చేశారు. సంక్రాంతి పురస్కరించుకొని వచ్చే ఏడాది జనవరి నెలలో మచిలీపట్నం హిందూ కళాశాలలో కబడ్డీ పోటీలు, జడ్పీ సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకు 3కే రన్ ఏర్పాటు చేసిన వీర్నాల ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ బాలాజీ వీర్నాల సేవలను ఎమ్మెల్యే అభినం దించారు. ఫౌండేషన్ సభ్యురాలు మానస వీర్నాల మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరించుకొని మచిలీప ట్నం హిందూ కళాశాలలో జనవరి 8,9,10 తేదీల్లో మూడు విభాగాల్లో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 4వ తేదీ మాథ్స్ ఒలింపియాడ్, వ్యాసరచన, క్విజ్, జనవరి 5వ తేదీ చదరంగం పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి 12వ తేదీ 3కే రన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రన్నింగ్ పోటీలో ముందుగా లక్ష్యం చేరుకున్న 25 మందికి రూ.5వేలు చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కబడ్డీ జూనియర్స్ విజేత జట్టుకు రూ.50 వేలు, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.30 వేలు, తృతీయ స్థానం సాధించిన జట్టుకు రూ.ఇరవై వేలు, కబడ్డీ సీనియర్ విజేత జట్టుకు రూ.25వేలు, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.15వేలు, తృతీయ స్థానం సాధించిన జట్టుకు రూ.10వేలు అందించనున్నట్లు తెలిపారు. ఇతర పోటీల్లో విజేతకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.5వేలు, తృతీయ స్థానం వారికి రూ.2,500లు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ విచ్చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్ వీర్నాల, సాయి కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## డీసీ వైస్ చైర్మన్‌గా బొర్రా ఏడుకొండలు



**కృత్తివెన్ను డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిసెపూడి నీటి సంఘం అధ్యక్షులు బొర్రా ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీసీ వైస్‌చైర్మన్ ఏడుకొండలు మాట్లాడుతూ కృత్తివెన్ను మండలం శివారు ప్రాంతం కావడంతో నీటి కొరత అధికంగా ఉంటుందని కనీసం తాగడానికి కూడా కొన్ని సమయాల్లో నీరు ఉండదన్నారు. అలాంటి పరిస్థితుల నుంచి అందరికీ అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలతో పాటు ప్రజలకు తాగునీరు అందించే విధంగా కాలువలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపించి ప్రతి గ్రామానికి సాగు తాగునీరు అందించే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## దైవ స్వరూపి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** పట్టణంలోని 5వ వార్డు వై.వై కాలనీ లో దైవ స్వరూపి మినిస్ట్రీస్ పాస్టర్ జోషఫ్ మోహన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయమానంగా అలంకరించారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు, భజనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వర్తమానికులు రాజమండ్రి సామ్యూల్ రాజ్, మద్దూరు యం యోహాను, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగానంద స్వామి వారి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రజా ప్రతినిధులు







**జగ్గయ్యపేట డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** మండలంలోని వేదాద్రి గ్రామంలో పావన కృష్ణానది తీరమున పంచనారసింహ క్షేత్రమైన వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం యొక్క నూతన సంవత్సర-2025 క్యాలెండర్‌ను మొదటిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)చే ఆవిష్కరించడం జరిగినది. అనంతరం మాజీ మంత్రి నెట్టెం రఘురాం, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరుపున పి.రాం ప్రసాద్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి దేవస్థాన క్యాలెండర్స్ అందజేయుట జరిగిందని తెలిపారు.

## ఆకట్టుకుంటున్న షెల్టర్ సాయిబాబా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బందలాయిచెరువు శ్రీసాయి జ్ఞాన మందిరంలో షిర్డీసాయిబాబా షెల్టర్‌తో దర్శనమిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. శీతాకాలం చలితీవ్రత పెరగడంతో సాయిబాబా పై ఉన్న అమిత భక్తితో ఈ మందిర నిర్వాహకురాలు సింహాద్రి లక్ష్మీ సాయిబాబా బాబాకు షెల్టర్తో అలంకరించారు. ప్రతిరోజూ సాయంత్రం సాయిబాబాకు షెల్టర్ వేసి ఉదయం తీసేస్తానని లక్ష్మీ చెప్పారు. మందిర నిర్వాహకురాలు లక్ష్మీ ఇప్పటికి 38 సార్లు షిర్డీ వెళ్ళివచ్చింది. పేదరాలు అయిన లక్ష్మీ ఎమిదేళ్ళ క్రితం దాతల సహాయంతో ఈ మందిరాన్ని నిర్మించింది. అప్పటి నుంచి ప్రతిరోజూ సాయిబాబాకు హారతి పూజతో పాటు ప్రతిగురువారం భక్తులకు అన్న సమారాధన నిర్వహిస్తూ ఆమె భక్తివిశ్వాసం చాటుకుంటున్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభలకు డిప్యూటీ సీఎం పవన్‌కు ఆహ్వానం



**ఆహ్వాన పత్రిక అందచేసిన అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్**

**సాగర సంగమాన్ని ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి**

**పాత ఎడ్లంక బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి**

**డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య కేసు దర్యాప్తుపై చర్చ**

**ఎదురుమొండి- గొల్లమంద రోడ్డు మంజూరు పట్ల ధన్యవాదాలు**

**సీసీ రోడ్ల మంజూరు పట్ల ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ – గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పవన్ కళ్యాణ్ ను ఘనంగా సత్కరించారు. ఈ నెల 28, 29 తేదీల్లో విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందచేశారు. నియోజకవర్గంలోని కోడూరు మండలంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం సాగర సంగమాన్ని ఎకో టూరిజం ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ మండలంలోని ద్వీప గ్రామం పాత ఎడ్లంకకు కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం ఆవశ్యకత గురించి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. వరదల సమయంలో రేవు దాటేందుకు గ్రామస్తులు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఆయనకు వివరించారు. అవనిగడ్డలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన డాక్టర్ కోట శ్రీహరిరావు హత్య కేసు దర్యాప్తు గురించి ఆయనతో చర్చించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల ఫలితాలు ఆయనకు వివరించారు. నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లో ఎదురుమొండి– గొల్లమంద రోడ్డు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో విస్తృత స్థాయిలో సీసీ రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.




## సిడి బండ్ల ఊరేగింపుతో మొక్కులు తీర్చుకొంటున్న భక్తులు

**చలవ వస్త్రాలపై నడుచుకుంటూ వెళ్తున్న భక్తులు**

**పెడన, మేజర్ న్యూస్ :** గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా సిడిబండ్ల ఊరేగింపుతో చలువ వస్త్రాలపై నడుచుచు మొక్కులు తీర్చుకుంటున్నారని, అనంతరం ఆలయానికి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, సారే, సమర్పించి దర్శనం చేసుకుంటున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు భక్తులు సిడిబండ్ల ఊరేగింపుతో చలువ వస్త్రాలపై నడుచుచు మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ జాతర మహోత్సవాలు నేటికీ ఆరవ రోజుకు చేరుకున్నాయని ఆలయ ఈవో తెలిపారు. సిడిబండ్ల ఊరేగింపులలో వివిధ రకాల దేవతామూర్తుల వేషాలతో, మంగళ వాయిద్యాలతో, డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా పట్టణ ప్రధాన రహదారుల గుండా ఊరేగింపుతో ఊరేగుతూ ఆలయానికి చేరుకుంటారని పేర్కొన్నారు.

## నేడే విద్యుత్ అదాలత్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కన్స్యూమర్స్ గ్రీవెన్స్ సెల్ రెడ్రసల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన అవనిగడ్డ రెవెన్యూ సమావేశపు హాలులో విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉయ్యూరు ఈఈ డి కృష్ణనాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అదాలత్లో సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ జస్టిస్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారని విద్యుత్ సమస్యలు, ఇబ్బందులు ఉంటే పిర్యాదు చేయడం ద్వారా ఈ ఆదాలత్తో పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## నాగులూరులో రెవెన్యూ సదస్సు



**రెడ్డిగూడెం, డిసెంబర్ 18, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామములో సర్పంచ్ ముదగన వెంకట నాగేశ్వరరావు అధ్యక్షతన బుధవారం రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో పట్టాదారు పాసు పుస్తకముల కొరకు 1 అర్జీ, సర్వే కొరకు 9 అర్జీలు వచ్చియని దానిలో సర్వే అర్జీలలో 2 రెవిన్యూ సదస్సులోనే అప్పటికప్పుడు సర్వే చేపించి సమస్య పరిష్కరించమని తహసిల్దార్ జె సుశీల దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, వీఆర్వో ఎం శ్రీనివాసరావు, సర్వేర్లు సంబంధిత అధికారులు, ఎంపీటీసీ కలకొండ మాధవి, చిపి వెంకటేశ్వర రావు అడపా రాంబాబు పాల్గొన్నారు.

## నాగమల్లేశ్వరికి, నజీర్ ఖాన్‌కి కౌన్సిల్ హాల్‌లో సంతాప సభ



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మున్సిపల్ టిడిపి కౌన్సిల్ సభ్యురాలు నాగమల్లేశ్వరి కి, గతంలో కో ఆప్షన్ సభ్యుడిగా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన నజీర్ ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపాన్ని తెలిపామని మున్సిపల్ చైర్పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కౌన్సిల్ హాల్‌లో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ మధ్యనే ఉంటూ అనారోగ్యంతో మృతి చెందిన వారి మధుర స్మృతులను మర్చిపోలేక పోతున్నామని అన్నారు. ఈరోజు తమ మధ్య లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మొహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ యం. గోపాల రావు,, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పామర్రులో దైవ సేవకుల ఆత్మీయ సమావేశం



**పామర్రు డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** నియోజవర్గ కేంద్రమైన పామర్రులోని సి కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి దైవ సేవకుల (పాస్టర్స్) ఆత్మీయ సమావేశం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన దైవ సేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ దైవసేవకులు ఎల్లప్పుడు సత్యాన్ని బోధిస్తూ మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. పలు ప్రాంతాల్లో దైవ సేవకులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అటువంటి పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఎల్లప్పుడూ సత్యాన్ని పలుకుతూ ప్రభువు సేవకునిగా ప్రజల నుండి ప్రేమానురాగాలుపొందాలని సూచించారు. సత్యం, ధర్మం పాటించేవారి పట్ల దేవుడు ఎప్పుడు అనుగ్రహంతో ఉంటారని, ఈ విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరు మసలుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దైవ సేవకులు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఎమ్మెల్యే కుమార్ రాజాను సత్కరించి ఆశీర్వదించారు.

## కళాశాల డెవలప్మెంట్ కొరకు సహకారం అందించిన దాతలకు అభినందనలు



**నందిగామ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్లో బుధవారం ఈనెల 20,21,22 వ తేదీలలో నందిగామ ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళల కళాశాలలో ఉభయ కృష్ణ జిల్లాల నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళల ఆటల పోటీలు జరగనున్న సందర్భంగా కళాశాల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కి గండేపల్లి సెంట్ ని ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ క్రీడలు విద్యార్థినుల మానసిక ఉత్సాహానికి చాలా దోహదదాయకమని ఈరోజు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మహిళలు అన్ని రంగాలలోనూ క్రీడలలోనూ ముందుంటున్నారని తెలియజేస్తూ ఇటువంటి ప్రోత్సాహాలకు దాతల సహకారం నిజంగా అభినందనీయమని ఈ క్రీడల ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కొరకు ముందుకు విచ్చేసి 50 వేల రూపాయలను అందజేసిన సేంతిని గ్రూప్ ఆఫ్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్,కూటమి నేతలు కాకాని వెంకటరత్నం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై స్పెషల్ డ్రైవ్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో పెరిగిపోతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ దృశ్యం నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జరిచేయగా, అందులో భాగంగా నగరంలో వివిధ ప్రాంతాలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అమలులో ఉన్న వివిధ షాపులను, వ్యాపార సంస్థలను తనిఖీ చేసి వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వినియోగించవద్దని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పర్యావరణహిత వస్తువులనే వాడాలని విన్నవించారు. ముఖ్యంగా వ్యాపారస్తులు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడినచో వారిపై కఠినమైన చర్యలు తీసుకొని, జరిమానా విధిస్తారని తెలిపారు.

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కళ్ళజోళ్ళు









**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ వారు సంఘానికి సేవ చేసే, రక్షించే వారి ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఈ రోజు విజయవాడ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు చొరవ చూపి గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని వారి ఆసుపత్రిలో పోలీసు అధికారులకు ఉచిత సన్ గ్లాసెస్ (కళ్ళజోళ్ళు)ను నగర పోలీస్ కమీషనర్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు పోలీస్ వారికీ అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణులచే పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలకు సమగ్ర కంటి పరీక్షలు చేయించడం, హానికరమైన యువి కిరణాల నుండి వారి కళ్లను రక్షించడానికి ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులందరికీ ఉచిత సన్ గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.... మన పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ వంటి సంస్థలు స్వచ్ఛంద చర్యలు తీసుకోవడం హర్షణీయం. ఈ చొరవ మా అధికారులకు వారి మద్దతును ప్రతిబింబించడమే కాకుండా మన నగరాన్ని రక్షించే వారి శ్రేయస్సును నిర్వహించడంలో కంటి సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా అగర్వాల్ కంటి ఆసుపత్రి వారిని అభినందించారు. అగర్వాల్ ఐ హాస్పిటల్స్, మెడికల్ డైరెక్టర్, డాక్టర్ కెకెఎస్ చక్రవర్తి మాట్లాడుతూ..... సమాజానికి సేవ చేసే వారి దృష్టి ప్రధానమని, పోలీసు సిబ్బందికి ఉచిత సన్ గ్లాసెస్ అనేది వారి అచంచలమైన అంకితభావానికి ధన్యవాదాలు తెలపడానికి చిన్న గుర్తు. మేము వారి ఆరోగ్యానికి మద్దతివ్వడానికి కట్టుబడి ఉన్నాము, వారికి సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపి. కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డీసీపి. ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఏ.సి.పి.లు., అగర్వాల్ ఐ హాస్పిటల్స్, మెడికల్ డైరెక్టర్, డాక్టర్ కెకెఎస్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ గణేష్ సుబ్రమణ్యం, పోలీస్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### చెన్నై, బెంగుళూరును తలదన్నేలా...

## గన్నవరం విమానాశ్రయ బ్యూటిఫికేషన్

**గన్నవరం, డిసెంబర్ 18, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతికి కీలకమైన గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి విజయవాడ రూరల్ రామవరప్పాడు వరకు చేపడుతున్న గ్రీనరీ సుందరీకరణ పనులు చెన్నై, బెంగుళూరును తలదన్నేలా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేష్ కార్పోరేషన్, నేషనల్ హై వే ఆధారటి ఆఫ్ ఇండియా, పంచాయితీ, విద్యుత్ అధికారులను గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారు. 13 కిలోమీటర్ల మేర 6.48 కోట్ల నిధులతో చేపడుతున్న బ్యూటిఫికేషన్ పనుల పురోగతి పై బుధవారం అయోధ్య నగర్లోని ఏపీజి , బిసి కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అతిధులు మెచ్చేలా, ఆహ్లాదకరంగా ఉండేలా సుందరీకరణ చేయాలనీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అన్నిశాఖల అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని పంచాయితీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెత్త రోడ్డు మీద వేసే వారిపై చర్యలు తీసుకోవాలని అప్పటికి స్పందించక పోతే జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు. పశువులు గ్రీనరి పాడుచేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే పై లైటింగ్ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తాను ఈ సమస్య పై ఎన్నోసార్లు చెప్పిన ఇంకా సమస్యలు రావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. విమానాశ్రయ కారిడార్ లోని సెంట్రల్ మీడియన్‌పై తారు, చెత్తను వేయడం వల్ల పచ్చదనం దెబ్బతింటుందన్నారు. ప్రజలు విసిరే వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కారిడార్ ప్రాంతంలోని అవెన్యూ చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారని దీనివల్ల చెట్ల కింద వున్నా గ్రీనరీ దెబ్బతింటుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హార్టికల్చర్ అధికారి, ఏపీజి %ఏ% బిసి పర్యవేక్షణలో మొక్కలను కత్తిరించేటప్పుడు విద్యుత్ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హైవే పై పశువులను మేపుతున్నారని పశుపోషకులకు అవగాహన కల్పించాలన్నారు. ఎయిర్‌పోర్ట్ కారిడార్ రోడ్డులో కటౌట్లు, ఫ్లెక్స్, హోర్డింగ్‌ల కారణంగా పచ్చదనం దెబ్బతింటుందని నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీ లు, కట్ అవుట్ లు ఏర్పాటు చేయకుండా చూసుకోవాలని సూచించారు. గ్రీనరీ ఏరియాలో వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల పచ్చదనం దెబ్బతింటుందని ముందుగా షోరూం, అపార్ట్మెంట్ వారికీ తెలియచెప్పాలని అప్పటికి వినని పక్షంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాంటేషన్ ఇబ్బంది కలిగించే చర్యలు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారని అందుకు అనుగుణంగా అధికారులు పనులను చేయాలనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజి, బిసి ఎండీ రాజశేఖర్ రెడ్డి, ఎన్ హెచ్ ఎ ఐ డి నాగేశ్వర రావు, గన్నవరం సీఐ శివ ప్రసాద్, పటమట ఎస్సై హరి కృష్ణ, ఏపీసీపీడీసీఎల్ గుణదల ఈఈ రామ మూర్తి పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ పోలీస్ బాస్ స్టైలే వేరు...




**వత్సవాయి, డిసెంబర్ 18 మేజర్ న్యూస్ :** ఆయన తీరు వ్యవహార శైలి పట్ల ఆయన స్టైలే వేరు అని అంటూ సహచర కిందిస్థాయి సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఆయనకు తగిన సమయపాలన, క్రింది స్థాయి సిబ్బందికి సమా చారం ఇవ్వడం ఉండదు. ఏ సమయంలో వస్తాడో ఏ సమయంలో పోతాడో తెలియదు. ఎందుకు వస్తాడో ఎందుకు వెళ్తాడు తెలియదు కనీస సమాచారం కూడా ఇవ్వడు బాధితులు ఫోన్ చేస్తే ఫోన్‌కు సమాధానం ఇవ్వడు. న్యాయం కోసం మండలంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బాధితులు ఆయన కోసం తిండి తిప్పలు లేకుండా ఎదురు చూసి చూసి వెళ్ళవలసిన పరిస్థితి వస్తుం ది. నా స్టైలే వేరు అంటూ సినిమా తరహాలో రాజ శేఖర్ పోలీస్ స్టోరీ సినిమా లో సాయికుమార్ సీతయ్య సినిమాలో హరికృష్ణ హీరోల మాదిరిగా వ్యవహరించాలని చూస్తుంటాడు వత్సవాయి పోలీస్‌స్టేషన్ అధికారి.... కానీ ఆ హీరోలు అవినీ తిని అణగతొక్కటం కోసం న్యాయాన్ని గెలిపిం చడం రౌడీయిజాన్ని మాఫీ చేయడం కోసం బాధితులకు న్యాయం చేయాలని వారి వారి స్టైల్ లో వారు వ్యవహరించారు. కానీ ఇక్కడ వారి స్టైల్ లకు భిన్నంగా స్టేషన్ అధికారి అవినీతికి కొమ్ము కాస్తున్నాడని అక్రమార్కులతో చేతులు కలిపి అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. గత టిడిపి ప్రభుత్వంలో ఈ స్టేషన్లో పనిచేయడం వలన ఈ ప్రాంతంలో జరిగే అనేక అవినీతి అక్రమాలపై ఆయనకు మం చి పట్టు ఉండటంతో మరల అదే ప్రభుత్వంలో ఇదే స్టేషన్‌కు రావడం ఆయన అవినీతికి బాగా కలిసి వచ్చినట్లు అనుకుని ఆయన వచ్చిన వెంట నే పాత పరిచయలతో అవినీతిప రులతో కుమ్మక్కై తన అక్రమార్జనకు తెరలేపాడు అనే విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. ఏ అధికారి అయినా అధి కార పార్టీకి అనుకూలంగా పనిచే యటం కాస్త సమంజసం కానీ ఈ స్టేషన్ అధికారి మాత్రం అధికార పార్టీకి ఏజెంట్గా పని చేస్తున్నాడు అనేది ఇక్కడ అందరి నోటా వచ్చే మాట. ఈ స్టేషన్లో న్యాయం జరగాలంటే ధనవంతుడై ఉండాలి లేదా అధికారం పార్టీ అయి ఉండాలి లేదా మంచి పలుకుబడి ఉన్న వ్యక్తి అయి ఉండాలి అనేది ఇక్కడ నానుడి. గత వారం రోజుల క్రితం చిట్యాల లింగాల గ్రామాలకు చెందిన మైనార్టీ దాటిన ప్రేమ జంట వివాహం చేసుకొని రక్షణ కల్పించ మని కోరగా వారి పట్ల విచక్షణారహితంగా వ్యవహరించడంతో చిల్లకల్లు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ విధంగా న్యాయం కోసం ఫిర్యాదు చేస్తే వారి ప్రత్యర్థులతో కుమ్మక్కై అన్యాయానికి పాల్పడుతూ ఉంటున్నాడని బాధితులు వాపోతున్నారు. ఈ విధంగా ఈ పోలీస్ స్టేషన్లో పనిచేసే పోలీస్ బాస్ పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



### ఆంధ్ర నలంద విద్యార్థులకు బహుమతులు

**పెడన, మేజర్ న్యూస్:** వివిధ అంశాలలో పరిణతి సాధించిన విద్యార్థులకు పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నాడు బహుమతులు అందజేశామని ఆ సంస్థ నిర్వాహకురాలు పుట్టి నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న కళా ఉత్సవంలో జాతీయ పోటీలకు వెళుతున్న విద్యార్థులకు బాలరంగ్ లో దింసా నృత్యంతో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి పొందిన ఆంధ్ర నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుడివాడ విద్యాశాఖ అధికారి పద్మారాణి బహుమ తులను అందజేశారు. బహుమతులు అందజేసిన పుట్టి నాగలక్ష్మిని వాటిని సా ధించిన విద్యార్థులను డివైఈవో పద్మారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యురాలు డిసిసిబి సెక్రెటరీ షేక్ జాన్ సాహెబ్, పల్లెబాట సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్ కేసులలో 4436 కేసులు పరిష్కారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 14.12.2024 న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 4,436 కేసులను పరిష్కరించిన, కృష్ణా జిల్లా పోలీసు రాష్ట్రంలోనే తృతీయ స్థానంలో నిలిచిందని జిల్లా ఎస్పీ గంగాధరరావు, తెలియ చేశారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులతో మాట్లాడి, ఇరువర్గాల అంగీకారంతో అధిక సంఖ్యలో కేసులను రాజీ చేసిన కృష్ణాజిల్లా పోలీస్ ను డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. బుధవారం మంగళగిరి డిజిపి కార్యాలయం నందు జరిగిన అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్" కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎస్పి, ఆర్. గంగాధర రావుకి, చొరవ చూపి ఎక్కువ కేసులును పరిష్కరించిన వారి సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలకు తక్షణ న్యాయం అందించాలని సూచించారు.

# రైతాంగ అభ్యున్నతిలో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషించాలి





## నూతన నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీలను అభినందించిన ఎమ్మెల్యే

**నందివాడ మేజర్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలను పటిష్ట పరచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లను గుడివాడ ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్,వైస్ చైర్మన్ లను శాలువాలతో వారిని సత్కరించారు. రైతులందరినీ సమన్వయం చేసుకుంటూ.. వ్యవస్థీకృత సాగుతో రైతాంగానికి మంచి చేసేలా కమిటీలు పనిచేయాలని డీసీచైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ కృష్ణ డెల్టా పరిధిలోని రైతాంగ శ్రేయస్సు కోసం ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రైతుల మంచి కోసం డి.సీ కమిటీల ఎన్నికల్లో తనకు సహకరించిన ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. రైతన్నలతో స్నేహభావంతో ఉంటూ నియోజకవర్గాలతో సంబంధం లేకుండా రైతాంగ అభివృద్ధికి నీటి సంఘాలన్నీ పని చేయాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. గత వైకాపా ప్రభుత్వం ఆర్బికేల పేరుతో రైతాంగాన్ని మోసం చేయడం తప్ప వారి కోసం చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. కనీసం దాన్యం సంచులను కూడా ఏర్పాటు చేయలేని దారుణ పరిస్థితిలు నాటి ప్రభుత్వంలో నెలకొని ఉండేవని మండిపడ్డారు. అప్పటి వైకాపా ప్రభుత్వం సహకరించకపోయిన ఎన్నో ప్రయాసలకోర్చి ధాన్యం అమ్మితే రైతు ఖాతాలో నగదు జమ అయ్యేసరికి నెలలు గడిచిపోయేవని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుందన్నారు. కాలువల్లో కూడికలు తీయడం మొదలుకొని ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో గంటల వ్యవధిలో నగదు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుదేనని ఆయన కొనియాడారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే రాము నాయకత్వంలో రైతాంగ అభ్యున్నతికి తామంతా నిబద్ధతతో పని చేస్తామని డి.సి చైర్మన్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, ఉప్పల వెంకటేశ్వరావు, బొర్రా సత్యనారాయణ,జనసేన పార్టీ జిల్లా నాయకులు పేర్ని జగన్, పెదపారుపూడి మండలం పాములపాడు డి.సీ చైర్మన్ యార్లగడ్డ రవి, వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, నందివాడ మండలం పోలుకొండ డి.సి చైర్మన్ బొమ్మన బోయిన ఏసుబాబు, వైస్ చైర్మన్ నంబూరి రాకేష్, రుద్రపాక డి.సి చైర్మన్ పాలడుగు నానారావు, వైస్ చైర్మన్ శ్రీమన్నారాయణ, గుడివాడ రూరల్ మండల డి.సి చైర్మన్ నూతక్కి కుటుంబరావు, వల్లభనేని వెంకటరత్నం, గుడ్లవల్లేరు మండలం కౌతవరం డి.సీ చైర్మన్ మల్లి పెద్ది సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ పరసా పోతురాజు, గుడ్లవల్లేరు చైర్మన్ పాలేటి నాగ ఆంజనేయులు, వైస్ చైర్మన్ వీరమాచనేని జయరాం, పలువురు కూటమి నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లకు అభినందన

## రైతాంగ సమస్యలు అధికారులు సత్వరమే పరిష్కరించాలి

### కృష్ణాజిల్లా ' దేశం ' నేత ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బంటుమిల్లి ప్రధాన కాల్వ చివరి భూముల వరకు పంట నీరు అందించేందుకు, రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన డిస్ట్రిబూటరీ కమిటీ చైర్మన్ లకు, అధికారులకు తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి, పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు బుధవారం విజ్ఞప్తి చేశారు. పెడన నియోజక వర్గం పరిధి లోని బంటుమిల్లి డీసీ చైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వర రావు, కృత్తివెన్ను డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కర రావు, గూడూరు డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి, పెడన డీసీ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం వల్ల రైతాంగం ఏకాభిప్రాయాన్ని తెలియచేస్తోందన్నారు. ప్రతి ఎకరా సాగు భూమికి పంట నీరు అందించాలని, పంట కాల్వలో వున్న గుర్రపు డెక్క, తూడు, రబ్బరు కాడ వగైరా తొలగించాలని, గుడ్లవల్లేరు లాకుల వద్ద నుండి లక్ష్మీపురం వరకు పంట కాల్వ తనిఖీ చేయాలని, పంట నీరు ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా వీడ్రిమూవల్" చర్యలు చేపట్టాలని, కాల్వకు పడిన గండ్లను తొలగించాలని, కాల్వ కట్టలు బలహీనంగా ఉన్న చోట కట్టలు ఎత్తు పెంచి మరమ్మతులు చేయించాలని, మురుగు నీరు పంట పొలాలలోకి ఎగతన్నె అవకాశం వున్న చోట, జూన్ నెలలో పంట నీరు విడుదల చేసేలోగా యుద్ధప్రాతిపదికన రైతాంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు ఇరిగేషన్, డ్రైనేజీ శాఖాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ పైడమ్మ అమ్మవారికి సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,మేజర్ న్యూస్ :** గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకోవటంతో అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలు సతి సమేతంగా సమర్పించడం జరిగిందని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి సతి సమేతంగా అమ్మవారికి పట్ట వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ టిడిపి నాయకులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# ఆరోగ్య భారత్ లక్ష్యం కావాలి

## కెయు రెక్టర్ ఆచార్య బసవేశ్వరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం: ఆరోగ్యకరమైన భారతదేశం నిర్మించడం కోసం కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని అందులో అందరం భాగస్వామ్యం కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి.బసవేశ్వరరావు పిలుపునిచ్చారు. ఫిట్ ఇండియా వారోత్సవాలలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఫిట్ ఇండియా వాక్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దేశానికి యువత ఆయువుపట్టు అని యువత ఆరోగ్యంగా వుం టేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. అనంతరం వాక్ థాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.ఎం. శ్రావణి, సహాయ ఆచార్యులు డా. ఎల్ సుశీల, ప్రోగ్రామ్ అధికారులు డా.స్వరూపా, డా. శేషారెడ్డి, డా.కవిత, గోపి తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ వేడుకల సందర్భంగా బుధవారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సెమి క్రిస్మన్ సెలబ్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు మాట్లాడుతూ.... పోలీసు, పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బందికి ముందుగా రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు, పండుగల ఆదర్శాలు, సిద్ధాంతాలను అందరూ పాటించాలని, ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు మీరందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా, ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అనంతరం సెమి క్రిస్మన్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ అడ్మిన్ డీసీపి కృష్ణమూర్తి నాయుడు, ఏ.ఓ. సునితా, పోలీస్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ సోమయ్య, ఏ.సి.పి.లు, పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999